

# మగవాడి తీర్పు

## ఆలేటి నాగమణి

తెల్లవారి అప్పటికె చాలాసేపయింది.

గుడిసె ముందున్న మర్రిచెట్టు నీడలో, సగం తాళ్ళుతెగిన కుక్కిమంచంలో, కుంటి కుక్కలా ముడుచుకు కూర్చున్న రావుడు, రెండుచేతులతో మోకాళ్ళను చుట్టేసి, మోకాళ్ళమధ్య తలదాచుకొని చిన్న కుర్రాడిలా వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు.

గుడిసె గుమ్మంలో కూర్చున్న కనకమ్మ రావుడి వంక చూస్తూ, జరిగింది తలచుకుంటూ, వెక్కి వెక్కి ఏడుస్తోంది.

తరాలుగా పాలేరుతనం ఆస్తిగా, వారసత్వంగా మిగిలినా బాధపడలేదు. సిగ్గుపడలేదు.

పేదరీకం, బానిసత్వం గురించి చింతించలేదు.

దిక్కుమాలిన చాకిరి చేసినా, డొక్కలు నిండక పోయినా, ఎవ్వర్ని నిందించలేదు.

ఈ ఊళ్ళో, పేదరికంలో పేరెన్నిక గన్న మరిడయ్య సంసారం. నీతి తప్పని సంసారంగా నిలిచింది.

ఇన్నాళ్ళకు—

ఇన్నేళ్ళకు

ఈ అపశకునం ఏమిటో!

ఈ అపశృతి ఎక్కడిదో!

ఇంట్లో దీపం వెలిగిస్తుందను కుంది సీతాలును ఈ యింటికి కోడలుగా తెచ్చినపుడు.

ఇంటికె దీపమై వెలిగింది సీతాలు.

మనసంతా తృప్తి. సంతోషం.

పేద ఇంటి గుమ్మంలోకి మాలచ్చిమి నడిచి వచ్చిందనుకుంది.

కాని...

ఇన్నాళ్ళకు

మాణిక్యంలాంటి సీతాలుకు మసివారి పోయింది.

ప్రాణం కంటె ఎక్కువగా చూసుకున్న రావుడి మనసు ఎంత బాధపడుతుందో?

కుళ్ళి కుళ్ళి గుండె చెరువయ్యేలా ఏడుస్తున్న రావుడి ఏడ్పు చూస్తుంటె తన గుండె బద్దలైపోతోంది.

భగవంతుడా, ఇన్నేళ్ళకు ఇలాంటి రోజు వస్తుందని అనుకుందా! చావుకు కాళ్ళు చాపి ఎదురు చూస్తున్న తనకు ఈ వయసులో ఈ ఏడ్పు ఏమిటి! ఈ విపరీతం ఏమిటి!

రామరాజ్యం లాంటి దాసుబాబుగోరి హయాంలో ఆ ఊళ్ళో ఇలాజరగడం... కలికాలం... పోయెకాలం...

దేవుడిగుళ్ళోని పవిత్రమైన దీపంలాంటి సీతాలు బతుకెలా అయిపోయిందో...!

ఈ కాపురం ఇక నాశనం అయిపోయినట్టేనా!

ఈ బతుకు ఇక తెల్లారి పోయినట్టేనే!

"రావూామీ... ఎంత ఘోరం జరిగిపోయిందిరా నా తండ్రీ! ఎలా సహించి ఊర[illegible]కున్నావురా! నీ పౌరుషం ఎక్కడికి పోయిందిరా నాయ[illegible]! ఆడదాని బతుకింత అలుసు క్రింద మారి పోయిందేమిట్రా తండ్రీ! ఇప్పుడు దానిగతేం కావాలి! చెప్పవేరా! రాయిలా కూర్చుంటె ఎల్లా!" గుండెలు బాదుకుంటూ ఏడుస్తూ అడిగింది కనకమ్మ.

రావుడు మాట్లాడలేదు.

పొద్దెక్కి పోతోంది.

పంచాయితి పెట్టించిన టైము కావడంతో రావుడు పై పంచె దులుపు కుంటూ లేచాడు.

రామదాసు గోవులాంటి వాడేంకాదు.

కాని ఊరి ప్రజలకు "దేవుడిలాంటివాడు" అని అన్పించుకున్నాడు.

ఊళ్ళోవున్న గుళ్ళోని, రాముల వారంటే ఎంత భక్తో, దాసుబాబు అంటె అంతకంటె అభిమానం వుంది ఆ ఊళ్ళో వాళ్లకు.

ఎందుకంటె— గుళ్ళోని రాములవారు నల్లటి రాతితో చెక్కిన విగ్రహం. ఉలకదు పలకదు. ఆయన ప్రక్కనే సీతమ్మవారు, వెంట లక్ష్మణస్వామి, ఆంజనేయులు వున్నారు. శ్రద్ధగా నమస్కరించినా మొక్కుకోని కొబ్బరికాయకొట్టినా ఆయన కనికరిస్తాడన్నది వేరే విషయం.

కాని దాసుబాబు

నాలుగ్గోడల మధ్య బంధింపబడ్డ రాముడిలా కాక, ఆ ఊరి నాలుగు దిక్కులందు విశృంఖలంగా తిరగ్గలడు. నల్లగా కాకపోయినా రాగి రంగుకే పాలునలుపు కలిపితె కలిగె రంగుతో, గంభీరంగా వుంటాడు. లక్ష్మణ, స్వామి, ఆంజనేయులు లేకున్నా, దాసు బాబుగారికి భార్య మాత్రం ఆమె పేరు సీతమ్మకాదు. సావిత్రి అసలేకాదు. గోపెమ్మ.

దాసుబాబుగారు నమ్మిన బంటు కొండడు. అచ్చంగా కొండలా, కండలు తిరిగిన శరీరంతో వస్తాదులా వుంటాడు.

న్యాయం, ధర్మం నాలుగు పాదాలతో నడవడం మానేసి, మూడు కాళ్ళు ముడుచుకొని ఒక్కకాలితో కుంటి నడక నడవలేక, పూర్తిగా కూలబడిన ఆ ఊళ్ళో దాసుబాబు ధర్మ ప్రభువనే అంటారు కొందరు. ఆ మాట అనలేని వారెవరు, ఆయన ముందుకురారు, ఎదరుగా అనలేరు.

ఊరి పెద్దలంతా, రాములోరి గుడిముందు రచ్చబండ దగ్గర గుమిగూడారు. దాసుబాబుగారింకా రాలేదు. ఆయన వస్తే కానీ పంచాయితీ మొదలుకాదు.

ఊళ్ళోని చాలామంది వచ్చి చేరారు. కనకమ్మ కొంగు మోహం మీద కప్పుకొని ఏడుస్తోంది. రావుడు నిర్వికారంగా కూర్చోని వున్నాడు.

అందరికి ఎడంగా కనకమ్మ కొంగుచాటు చేసుకొని కూర్చుంది సీతాలు.

రెండు రోజులుగా తిండి, నిద్రా, నీళ్ళు కరవైనట్టు నిరాహారంగా వుంది సీతాలు.

అలా ఎన్ని ఉపవాసాలుంటె, ఆమె మీద పడిన కళంకం పోతుంది.

శరీరం అంతా మైలపడిపోయినట్టు, తనను తానే చూసుకోవడానికి అసహ్య పడుతోన్నట్టు ప్రపంచంలో తానిక తలెత్తుక తిరగలేనట్టు, తలవాల్చుకొని కుర్చుంది సీతాలు.

ఏడ్చి ఏడ్చి అలసిపోయినట్టు, ఆమె కళ్ళలో నీళ్ళు యింకిపోయాయి. ఇక ఏడ్చే ఓపిక లేనట్టు ఆమె అలసి సొలసి పోయింది.

గుమిగూడిన జనం తలా ఓ మాట అంటున్నారు సీతాలు అంటే అందరి మనసుల్లో దయ, జాలి. సానుభూతి వున్న, తీర్పు మాత్రం ఆమె పక్షాన రాదని తెలిసిపోతోంది.

ఆమెకు జరిగిన అన్యాయం చూసి, అందరి కళ్ళలో నీళ్ళు నిలుస్తున్నా, హృదయం ద్రవిస్తున్నా, ఆమెకో కొత్త జీవితాన్ని మాత్రం వాళ్ళు ఇవ్వలేరు.

ఎందుకంటే—

రాముడు పుట్టిన దేశం మనది.

సీతపుట్టి గడ్డయిది.

రావణుడు ఎత్తుకు పోయిన సీత పవిత్రంగా వున్నా అగ్ని ప్రవేశం చేసి పునీతనని నిరూపించుకున్నా, తిరిగి ఆమె అడవులపాలు కాకతప్పలేదు. జనవాక్యం విన్న రాముడు నిర్దయగా ఆమెను వదలి ఒంటరి వాడు కాక తప్పలేదు.

సీతను ఎత్తుకు పోవడం రావణుడి తప్పు.

ఆనాడు రాముడు రావణుణ్ణి చంపి మరీ బుద్ధి చెప్పాడు

**ఏడ్చి, ఏడ్చి అలసి, సొలసి పోయిన, ఆమె మనసు మూగవోయింది. తడి ఆరని కళ్ళతో, ఎండిపోయిన పెదవులను, నాలికకొనతో తడుపుకుంటూ, ఓరగా చేరగా, రావుడివంక, రామదాసు వంక చూసింది.**

పర స్త్రీ వ్యామోహం తగదని. కాని ఈనాడు రాముడు దేవుడుకాదు. మామూలు మనిషి. అందులోనః బక్కచిక్కిన పేదవాడు. పాలేరువెధవ.

రెండు రోజుల క్రితం పొలం కూలి కెళ్ళి వస్తున్న సీతాలును గుర్తు తెలియని మనుషులెవరో ఇద్దరు ఎత్తుకెళ్ళారు. ఊరంతా గాలించినా సీతాలు జాడ తెలియలేదు రావుడికి. ఏడుస్తూ కూర్చున్నాడు.

వెళ్ళిన రెండో రోజు సాయంత్రం వేళ, చీకటి పడే వేళ సీతాలు స్పృహలేని స్థితిలో ఊరి చెరువు దగ్గర కన్పించింది.

స్పృహవస్తే చెరువులో పడిచచ్చిపోయేదేమో! కాని, స్పృహరాకముందే ఎవరో చూసి ఇంటికి చేర్చారు.

బట్టలు చిరిగి తలచెదరి దయానీయంగా వున్న సీతాలుకు అర్థరాత్రి వేళ తెలివొచ్చింది.

తానింక బతికి వున్నందుకే కాక, తిరిగి రావుడి మోహం చూడాల్సి వచ్చినందుకు గుండెలు అవిసెలా ఏడ్చింది సీతాలు.

మానం పోయిన స్త్రీని ఏ మొగాడు ఏలుకుంటాడు. అంతటి రాముడే ఏలుకోలేదు. ఈ రావుడు ఓ లెఖ్ఖా?

ఆ... ఆనాడు ఆ సీతమ్మోరికే తప్పలేదు. ఇక ఈ సీతాలు... చెడిపోయిందని ఖచ్చితంగా తెలుస్తుంటే ఎవరేలుకుంటారు!


ఇంతకీ... ఆళ్ళెవరో...

చీకట్లో... ఆళ్ళెవరో ఎలావుంటారో... ఎక్కడి వాళ్ళో కూడా తెలీదు.

రామదాసుగారు రావడంతో గోల సద్దుమణిగింది.

జరిగిందంతా విన్నాడు రామదాసు మరోసారి.

"ఆళ్ళెవరో దానిక్కూడా తెలీదటనా!" దాసు



ప్రశ్నకు కళ్ళొత్తి చూసింది సీతాలు. లేదు బాబుగారూ? అది తెలిస్తే దానికంటె ముందు నేనే ఆళ్ళ గుండెల్ని చీల్చేదాన్ని" అంది కనకమ్మ ఆవేశంగా.

వృద్ధాప్యం తెచ్చిన వణుకుతో పాటు, బాధ, ఆవేశం కలిసిపోగా, నిలువునా వణుకుతూ, శాపనార్థాలు పెడుతూ, కూలబడిపోయింది కనకమ్మ.

"జరిగిందానికి సీతాలు తప్పేంలేదు. కాని... చెడిపోయిన ఆడదాన్ని ఏలుకోవడానికి ఎంతో పెద్ద మనసు నలుగరిలో తెలెత్తుకు తిరిగె ధైర్యం కావాలి. ఆడి పెళ్ళాం చెడిపోయిందిరో అని నలుగురు అన్నా సిగ్గు, బడియం విడిచి బతికే మొండి ధైర్యం కావాలి. సవటసన్నాసి అన్నా తలొంచుకోవాలిరా రావుడు. ఏవంటావూ! సీతాలును ఏలుకుంటావా! దాంతో కాపురం సేత్తావా!"

ఎకెసక్కెంగా నవ్వుతూ, ఓరకంట సీతాలు వంక చూస్తూ, ఎదురుగా తలొంచుకొని నిలబడ్డ రావుడిని అడిగాడు దాసు.

"జరిగిందానికి దాని తప్పేంలేదు బాబయ్యా!"

"రావుడు దాన్ని కాదంటె అది ఎక్కడికి పోతుంది! దానికి 'నా'. అన్నవాళ్ళెవరూ లేరు, అమ్మనైనా, అత్తనైనా నేనే" అంది కనకమ్మ కోడలి తల గుండెలకు హత్తుకుంటూ...

"ఎరా రావుడూ!" రామదాసు అడిగాడు. అతని కళ్ళలో హేళన. రావుడు క్షణం సంకోచించి, చివరికి అడ్డంగా తలూపాడు.

"ఒరే రావుడూ?" గావుకేకపెట్టింది కనకమ్మ.

రావుడు బెదరలేదు. అదరలేదు. ఎందుకో తల ఎత్తలేక పోయింది కనకమ్మ.

"ఛీ.... నీ వొక మొగాడివేన్రటా! నివ్వులాంటి

పెళ్ళాం గతి ఇలా బుగ్గిపాలు చేసిన వెధవ నాకొడుకెవరు తెలుసుకొని వరికి పోగుపెట్టాలి కాని, బుగ్గి అయిన బతుకును వొడి నింపుకున్న నా సీతమ్మను వొదిలేత్తానంటావే(టా చవట నాకొడక... ఆడదాన్ని, ముసిలిదాన్నయినా, ఆళ్ళెవరో తెలిత్తే, ఆడిపేగులు తీసి హారవేసుకుందురా... రావుడూ'' అంది కనకమ్మ ఆవేశంగా ఏడుస్తూ.

రావుడు అయోమయంగా చూసాడు తల్లివైపు.

''మూరేళ్ళు కలిసి బతికి, సంసారం చేయాల్సింది వాళ్ళు. కాటికి కాళ్ళు చాచిన నీకెందుకె అంతగీర. ఓ మూల పడివుండె ముసలి ముండవి. ముందుంది ఆడి జీవితం అణ్ణి ఆలోచించుకోనీ...'' రామదాసు మాటలకు కనకమ్మ పేలవంగా నవ్వింది.

''నలిగిపోయిన ఓ ఆడకూతురు బతుకు బాగుసేయడానికి ఆలోచన ఎందుకు దాసుబాబూ దేవతలాంటి ఆడదాన్ని, దాని పువ్వులాంటి బతుకును నలిపి పారెయడానికి, నాశనం సెయ్యడానికి ఆలోసించాలిగాని... బాగు చేయడానికి కాదు.''

''సెడిపోయింది తన భార్యే అయినప్పుడు తెలిసి తెలిసి ఎవడు ఏలుకుంటాడె కనకమ్మా! అలా ఏలుకున్న నాడు ఆడు, ఆడిమొగతనం మంటగలిసినట్టె? ఆడు నలుగురిలో తలెత్తుకు తిరగాలా!'' కరణం బాబు మాటలకు కనకమ్మ వంక చూసాడు రావుడు. అతని కళ్ళలో కరణం మాటలను సమర్థిస్తున్నట్టు, అదే తనకు ఆమోదం అన్నట్టుగా కన్పించిన భావనకు చలించిపోయింది కనకమ్మ.

''రావుడూ? అంది ఏడుస్తూ?

''వద్దురా రావుడూ? సీతాలు కంటనీరుకాని, దాని మనసుపడె బాధకాని మన ఇంటికే మంచివికావు. ఇల్లు సర్వనాశనం అయిపోతుందిరా'' అంది ఏడుస్తూ.

కాని... ఆమె కన్నీళ్ళు కాని, అ(కందన కాని ఆర్థింపుకాని రావుణ్ణి, అతడి నిర్ణయాన్ని మార్చలేక పోయింది.

దేవుడిలాంటి దాసుబాబు, ఆ పూటతో, ఆ క్షణంతో వాళ్ళిద్దరిమధ్య పదిలంగా పవి(తంగా వున్న మూడుముళ్ళ బంధాన్ని తెంచేసాడు. పెద్దలనబడే వాళ్ళందరి ముందు రావుడు సీతాలుకు విడుపు కాగితం రాసి ఇచ్చేశాడు.

సీతాలు మాట్టాడలేదు.

ఏడ్చి, ఏడ్చి అలసి, సొలసిపోయిన, ఆమె మనసు మూగవోయింది. తడి ఆరని కళ్ళతో, ఎండిపోయిన పెదవులను నాలిక కొసతో తడుపుకుంటూ, ఓరగా చేరగా, రావుడి వంక, రామదాసు వంక చూసింది.

విడుపు కాగితాన్ని ఓసారి పరీక్షగా చూసి ఫక్కున నవ్వబోయి ఆగిపోయింది.

కనకమ్మ వెనకే గుడిసె వైపు వెళ్ళిపోయింది.

ఆళ్ళవెనకే చాలాసేపటికి ఇంటికి వచ్చిన రావుడికి, సీతాలు సామానుతోపాటు, తల్లికూడా తన బట్టలు సర్దుకోవడంతో విస్తుపోయాడు.

''అమ్మా? నువ్వెక్కడికే!'' అన్నాడు.

కనకమ్మ మాట్లాడలేదు. సీతాలు వెనకే బయలుదేరింది.

''అమ్మా? నువ్వుఎల్లొద్దే.''

కనకమ్మ చివ్వున వెనుతిరిగి చూసింది.

''సీతాలు సెడిపోయిందని కదు(టా, దాన్ని వొగ్గెసావు. పరాయింటి ఆడకూతురు... అమ్మ అయ్య లేనోళ్ళు... అది ఒక్కతె ఎట్టా బతుకుతుందనుకున్నావురా? అది సెడిపోయిందని కదురా రావుడూ దాన్ని వొగ్గేసావు... కాని... ఇన్నాళ్ళూ గుండెల్లో దాసుకున్న నిజం ఏమిటో తెలుసా... నువ్వు... ఓ సెడిపోయినదానికి పుట్టావు. నీతల్లి... సెడిపోయింది.''

''అమ్మా''

''అవు(నా? అనాది నుండి కామంధుల బలానికి పాలేరుగాళ్ళ జీవితాలే కాదు, ఆళ్ళు పెళ్ళి చేసుకున్న నేరానికి, ఆళ్ళ ఆడవాళ్ళు కూడా బలైపోయా(రా? అలాగైన వాళ్ళలో నీ తల్లి ఒక్కత్తి.''

''కాని... సంగతెల్సి మీ అయ్య, నన్ను గుండెల్లో దాసుకున్నాడు. నా కన్నీళ్ళు తుడిసి, కాపాడుకున్నాడు. నీలా నమ్ముకున్న ఇల్లాల్ని వొదిలేయలేదు. నువ్వు... రావుడివి... సీతమ్మకే తప్పని కష్టాలు నా ఈ సీతాలుకు తప్పుతాయ(టా?'' అంది వెళ్ళిపోతూ.

రావుడు విశ్చేష్టంగా నిల్చుండిపోయాడు. తల్లి చెప్పిందంతా నిజమేనా!... తేల్చుకోలేక పోయాడు రావుడు.

* * *

అర్ధరా(తి గడిచిపోయింది.

రామదాసు మంచం మీద అసహనంగా దొర్లుతున్నాడు. అతడికి ని(దరావడంలేదు. రా(తి పడుకునేముందు తాగిన విస్కీ నిషా తగ్గిపోయింది. బు(రలోని ఆలోచనలను అదుపులో పెట్టలేపోయారు. లేచి కూర్చున్నాడు.

రెండంతస్తుల మేడ... డాబా మీద వొంటరిగా చాలాసేపు వుండలేక పోయాడు రామదాసు.

రావుడికి, సీతాలుకు విడుపు కాయితం రాయించాకా, జీవితంలో మొదటిసారిగా తప్పుచేసానని అన్పించింది రామదాసుకు. చెయ్యకూడని నేరం చేసాననిపించసాగింది.

రావుడు, సీతాలు చిలకాగోరింకల్లా వుండడం ఆ విషయం ఊరంతా అనుకోవడం విన్నాడు. ముద్దబంతి పువ్వులాంటి సీతాలును, మొగతనానికే సవాలుగా నిలిచె రావుడ్ని చూస్తుంటే ఈర్ష్యగా కసిగా అన్పించేది. అందుకే సీతాలునెవరో సెడిపారన్న సంగతి విని సంతోషించి విడుపు కాయితం అయ్యేలా చూడాలనుకున్నారు.

కాని చి(తం... అంతా జరిగాకా మనసంతా అదోలా మారిపోయి, తన మీద తనకే అసహ్యం వేస్తోంది.

ష్... రామదాసు, ఆరాటంగా, ఒంటరి తనాన్ని భరించలేనట్టు మేడ (కిందికి దిగాడు.

గోపెమ్మగదిలో దీపం వెలుగుతోంది.

రెండెళ్ళ నుండి గోపెమ్మ గదికి రాలేదు. రా(తి అయిందంటే తాను డాబా పైకి వెళ్ళిపోతాడు.

పాపం? ఒంటరి జీవితం... ఒక్కత్తి... ఆలోచిస్తున్న రామదాసును... కాలం పరిహసిస్తున్నట్టు గోపెమ్మ గదిలోనుండి నవ్వులు.

''కొండా? మీ అయ్యగారేం అన్నా(రా? సెడిపోయిన పెళ్ళాన్ని ఏలుకునే వాడు సవట సన్నాసి అన్నా(డా? తనకు తానే మంచిపేరు పెట్టుకున్నా(డా?'' పకపక నవ్వుతోంది గోపెమ్మ.

''నీతులు ఎదుటోడికి సెప్పేందుకే... మనకు కాదు. అయినా అయ్యగారికి నీ యవ్వారం, నాసంగతి తెలిసుండదు. తెలిత్తే... ఈనాడు అలా అనేవోరుకాదు.''

''ఆ... ఆయనకు మనసంగతి తెలియక పోయినా తన సంగతి తెలుసు. కామందుపేరిట ఎంతమంది కన్నె పిల్లల గొంతులు కోయలేదు. ఆ ఉసురు ఊరికే పోకుండా అసలు ఆడదాని జోలికి పోకుండా తగిన శాస్తి చేసాడా దేవుడు.''

''అంతే— అయ్యాగారు...'' కొండడి (పశ్నకు గోపెమ్మనవ్వి... ''ఆ సన్నాసి సంగతెందుకు కొండా...'' అంది మత్తుగా...

రామదాసు బు(ర గి(రున తిరిగిపోయింది.

జరిగిపోయింది, జరుగుతోంది ఏమిటో అర్థమైన అతనికి... సీతాలుచూపు, కనకమ్మ ఆవేశం అన్నీ గుర్తుకు వచ్చి... చెళ్ళున చెంపమీద ఎవరో కొట్టినట్టు అన్పించింది.

తనకులేని సుఖం ఎదురుగా కన్పించ కూడదనుకున్నాడు... కాని... తనకళ్ళముందే తన భార్య... తనవో చవట సన్నాసిని చేసి...

రామదాసు ఒక్క ఉదుటన వెనక్కి తిరిగారు.

తెలియక జరిగిన పొరపాటుకు సీతాలుకు విడాకులిప్పించాడు. రావుడిని ఒప్పించాడు. సీతాలు బాధ్యతేం లేకున్నా శిక్షవేశారు.

మరి గోపెమ్మ...

ఆ మర్నాటి నుండి గోపెమ్మ ఆ ఊళ్ళో ఎవ్వరికీ కన్పించలేదు.

పుట్టింటి కెళ్ళిందన్నాడు మొదట్లో. ఆ తరువాత—

పుట్టింటి కెళ్ళిన గోపెమ్మ దార్లో ఏట్లో పడిపోయింది. శవం కూడా దొరకలేదు. అన్నారంతా...

వాళ్ళకు తెలిసిందంతే.

కొండడిని రా(తివేళ పొలం కాపుకు పడుకుంటే ఎవరో నరికేశారు.

ఆళ్ళెవరో ఎవరికీ తెలీదు.

దాసుబాబుగారి నమ్మినబంటు... సచ్చిపోయాడు పాపం? పెళ్ళాం పోయి, నమ్మిన బంటు పోయి రామదాసు ఒంటరివాడయాడు. కాదు—

మగవాడిగా అతడు చెప్పిన తీర్పుకు—

మనిషిగా అతడు వేసుకున్న శిక్ష అది.

*

